# ఇథనాల్ కంపెనీ వద్ద హైటెన్షన్



ప్రజలపై లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

మరికల్, అక్టోబర్ 22 : నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు వద్ద ఏర్పాటు చేసిన జూరాల ఇథనాల్ కంపెనీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కంపెనీ అనుమతులు రద్దు చేయాలని కొంతకాలంగా వివిధ గ్రామల ప్రజలు ఆందోళన చేస్తూనే ఉన్నారు. కంపెనీ నుంచి వచ్చే వ్యర్థాలు, దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు కలెక్టర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో ఆగ్రహించిన ప్రజలు శనివారం రాత్రి వ్యర్థాలను తరలించే ట్యాంకర్‌ను చిత్తనూరు, ఎక్లాస్‌పూర్, జిన్నారంతోపాటు పలు గ్రామాల ప్రజలు అడ్డుకున్నారు. ఆదివారం ఉదయం తాసీల్దార్ సునీత వచ్చి ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈనెల 25వ తేదీన అధికారులు వచ్చి నిజనిర్ధారణ చేస్తారని చెప్పారు. ట్యాంకర్‌లో వ్యర్థాలు ఉన్నాయో లేదో తెరిచి చూడాలని శనివారం రాత్రి 8 నుంచి ఆదివారం ఉదయం 11 గంటల వరకు రోడ్డుపైనే బైఠాయించారు. ఈ క్రమంలో నారాయణపేట డీఎస్పీ సత్యానారాయణ ఆదేశాల మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆందోళనకారులపై లాఠీచార్జి చేయడంతోపాటు ట్యాంకర్‌ను పంపించివేయడంతో ప్రజలు ఆగ్రహానికి గురై పోలీసులపై తిరగబడ్డారు. కట్టెలు, రాళ్లతో దాడి చేయడంతో మక్తల్ సీఐ రాంలాల్, కృష్ణ ఎస్సై విజయభాస్కర్ రెడ్డి, పోలీసులు చెంద్రాయుడు, అరుణ, అనీత, వెంకటేశ్వరమ్మ, నౌసిన్‌లకు గాయాలయ్యాయి. ఆందోళనకారుల్లో కూడా ముగ్గురు మహిళలకు గాయాలయ్యాయి. పోలీసులకు చెందిన రెండు బైకులు, వజ్ర వ్యాన్‌లకు నిప్పు పెట్టారు. ఏడు పోలీసుల వాహనాలు, కంపెనీకి ధాన్యం తరలించే ఎనిమిది వాహనాలు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై ఆరా తీసి దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సత్యానారాయణ తెలిపారు.

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

- కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గొడవ పడిన వ్యక్తి బీఆర్ఎస్ కార్యకర్త కాదు
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

హన్వాడ, అక్టోబర్ 22 : మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగ్గిన బుద్ధి తప్పదని, మీ స్థాయిని మించి మాట్లాడొద్దని మాజీ ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ శనివారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గొడవ చేసిన వ్యక్తి బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్త కాదని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని పేర్కొన్నారు. ఇప్పటికే మూడు పార్టీలు మారిన వ్యక్తికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. రెండు ఏండ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏ గ్రామంలో ఎంత అభివృద్ధి చేశావో ఒక్క సారి తెలుపాలన్నారు. నిరంతరం ప్రజల కోసం పని చేసే నాయకుడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తన ఉద్యోగానికి రాజీనా మా చేసి ఉద్యమంలో పాల్గొడన్నాడు. ఎన్నికలో ప్రజలు మీకు తగ్గిన బుద్ధి చేప్తారు. మీరిచ్చిన హామీలు కర్ణాటకలో ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, మాజీ వైస్ ఎంపీ పీ లక్ష్మయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివకుమార్, మాజీ జెడ్పీటీసీ నరేందర్, నాయకులు రామణారెడ్డి, జంబులయ్య, చెన్నయ్య, సత్యం, శ్రీనివాసులు, మన్నాన్, రాఘవులు, మాధవులుగౌడ్, రాములు, అనంతారెడ్డి పాల్గొన్నారు.



పుస్తకాలను పంపిణీ చేస్తున్న నాయకులు

## 'నాడు..నేడు పట్టణ ప్రగతి' పుస్తకాల పంపిణీ

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 22 : జిల్లా కేంద్రంలోని 46వ వార్డులో ఉన్న మోనప్పగుట్టలో ఆదివారం మున్సిపల్ వైస్‌చైర్మన్ తాటిగణేశ్ ఇంటింటికీ తిరిగి 'నాడు..నేడు పట్టణ ప్రగతి' పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఏండ్లుగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జరిగిన అభివృద్ధికి సంబంధించి పుస్తకం రూపొందించారని తెలిపారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ అదనపు కమిషనర్



దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకుడు

పాలమూరు, అక్టోబర్ 22 : దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహబూబ్‌నగర్ మండలం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామిని దేవాదాయ ధర్మదాయ శాఖ ట్రిబ్యునల్ అదనపు కమిషనర్ శ్రీనివాసరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మధుసూదన్ కుమార్ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో ఆయనను సత్కరించారు. దేవాలయ చరిత్రను గురించి వివరించారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరాజు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మహంకాళి అవతారంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

పాలమూరు, అక్టోబర్ 22 : జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడిలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆదివారం అమ్మవారు మహంకాళిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో అభిషేకం, కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించారు. లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో చండీహోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



లారీపై తీసుకెళ్తున్న రైలు ఇంజన్

# లారీ ఎక్కిన రైలు బండి..

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 22 : పట్టాల మీద పరుగులు ఎత్తే రైలు బండి.. లారీ ఎక్కింది. మహబూబ్‌నగర్ అర్బన్ మండల పరిధిలోని దివిటిపల్లి నేషనల్ హై 44 రోడ్డుపై ఆదివారం లారీపై భారీ రైలు ఇంజన్‌ను తీసుకెళ్తున్నారు.

రైలు బండిని లారీపై చూసి రోడ్డు ఇరువైపులా వెళ్లే వారు ఆసక్తిగా చూశారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**
NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**HOUSE FOR SALE**

★House for sale. ఇల్లు అమ్మబడును. శుభాష్‌వాడ, వనపర్తి టౌన్‌లో సెల్ : 9160161006.
NT- MBNR

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**CHANGE OF NAME**

I, **TAJUDDIN** S/o **MOHAMMED BASHEERUDDIN**, aged 36 years, residing at H.No. 6-5-55/H/10/E/A/1, Habeeb Nagar, Mahabubnagar, T.S.-509001, hereby announce that I have officially changed my name to **TAJUDDIN MOHAMMED** for all future purposes

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794



**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Lalkota Village కి చెందిన Kinguri Janakamma W/o Kinguri Anjaneyulu, aged 40 years, Occ: House wife, R/o H.No.1-10, Kotha colony, Lalkota Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Open house plot total extent of 242 Sq.yards (Ac.0-02 gts.), in Sy.No. 12/AA/1/1/2 situated within the limits of Lalkota Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist.
**Bounded by: East:** Open plot of Balija Siddi Lingam, **West:** House of Balija Shekar, **North:** GP Road, **South:** Gorilla Gadda.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Annasagar Village కి చెందిన Boya Ramulu S/o Boya Yerranna, aged 31 years, Occ: Business, R/o H.No.1-96/1, Annasagar Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Smt. Kavali Shanthamma W/o Late Kavali Yerranna, aged 50 years, Occ: House wife, R/o H.No. 1-96/1, Annasagar Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Open house plot No.37, total extent of 139.90 Sq.yards, in Sy.No.496/1/2, 496/A/4 & 496/AA situated within the limits of Sankalmaddi Village, Moosapet Mandal, Mahabubnagar Dist.
**Bounded by: East:** 33 ft road, **West:** Plot No. 36, **North:** Plot No.38, **South:** land of Others

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన P. Ramababu S/o P. Maibanna, aged 48 years, Occ: Coolie, R/o H.No.10-88/1, Koyanagar, Mahabubnagar Mandal & Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Open house plot Nos.411, 412 & 413 total extent of 703.33 Sq.yards, in Sy.Nos.483, 487, 486, 486/a, 186/aa, 186/e, 186/ee, 509, 510, 511 & 512 situated within the limits of Dharmapur Village, Mahabubnagar Mandal & Dist.
**Bounded by: East:** 25 ft. road, **West:** Land of others, **North:** Plot No.410, **South:** 30 ft. Road.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760